# ఆఫ్రిన్‌లో ప్రజల సౌభ్రాతృత్వంపై బాంబులదాడి

# యుద్ధ ఊబిలోకి లాగబడుతున్న టర్కీ




తన ప్రయోజనాల కొరకు దేశాన్ని యుద్ధ రంగంలోకి నెడ్తున్న టర్కీ ప్రభుత్వం ప్రారంభించిన ఆఫ్రిన్ ఆపరేషన్‌కు స్వస్తి పలకాలని డిమాండ్ చేయవలసిందిగా లేబర్ పార్టీ (ఇఎంసిపి)గా మేము టర్కీ ప్రజలకు, అన్నిదేశాల కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నాం.

దీర్ఘకాల సన్నద్ధత తర్వాత శనివారంనాడు ప్రభుత్వం ద్వారా, దాని మీడియా ద్వారా ఆఫ్రిన్ ఆపరేషన్ విజయవంతమైనట్లు ఉత్సవాలు చేసుకుంటోంది. కుర్దులతో, ఈ ప్రాంతానికి చెందిన యితర ప్రజలతో ఆఫ్రిన్ పరిపాలింపబడుతోంది. ఒకవైపు నగరం మీద బాంబులవర్షం కురుస్తుంటే పదిలక్షల మంది పౌరులు యుద్ధంనుండి తప్పించుకున్న సిరియా అంతర్యుద్ధం కళ్ళముందు కన్పిస్తున్నా, ఎర్డోగన్ పాలక ప్రతినిధులు మాత్రం "ఆఫ్రిన్‌ను విముక్తి" చేస్తామని వికటాట్టహాసం చేస్తున్నారు. దీనికి విరుద్ధంగా ఆపరేషన్ 'ఆలివ్ బ్రాంచ్' కుర్దులకు, తుర్కులకు మధ్య విద్వేష జ్వాలలు రేపుతూ ఈ ప్రాంతంలో యుద్ధ ఊబిలోకి టర్కీని కూడా లాగుతోంది.

యుద్ధ విపత్తు ఈ ప్రాంత ప్రజల నుండి రావడంలేదు. సామ్రాజ్యవాదులు వారి సహ కుట్రదారుల నుండే వస్తున్నది.

ప్రెసిడెంట్ ఎర్డోగన్, అతని ప్రభుత్వ ప్రతినిధులు ఈ ఆపరేషన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యము 'జాతీయ భద్రత' అని చెబుతున్నారు. ఈ నగరం నుండి రష్యన్ సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని రష్యాతో చర్చలు ప్రారంభించాడు. సిరియాపై పట్టు కోసం అమెరికాతో ఘర్షణపడ్తున్న రష్యా తన ప్రయోజనాలను నెరవేర్చుకోడానికి ఈ ఆపరేషన్‌కు అనుమతినిచ్చింది. ఈవిధంగా పచ్చజెండా ఊపడం ద్వారా ఈ ప్రాంతంలో టర్కీ, అమెరికాలను పందెపు కోళ్ళుగా వ్యవహరించేట్లుచేసి, సిరియా కుర్దులను ప్రక్కకు నెట్టి తిరిగి కుర్దులే రష్యా సంరక్షణలో ఒక పరిష్కారానికి వచ్చేట్లు చేయడమే రష్యా ఉద్దేశ్యం.

సిరియాలోని మా సోదరీ సోదరులపై ఒక సామ్రాజ్యవాదశక్తి అనుమతితో బాంబులవర్షం కురిపిస్తున్న సామ్రాజ్యవాదుల ఆధిపత్య పోరుకోసం పోరాడుతున్న యుద్ధకేంద్రంలోకి లాగడం వల్ల మా దేశానికి పెద్ద విపత్తు, ప్రమాదం పెరుగుతుంది. కాబట్టి టర్కీ ప్రజలకు అసలైన ప్రమాదం పొరుగున వున్న కుర్దుల వల్లకాదు. కుర్దులు కేవలం ఐసిస్ (ఐఎస్ఐఎస్) మరియు ఇతర జిహాదీ గ్రూపులకు వ్యతిరేకంగా ఉత్తర సిరియాలో, రొజావాలో పోరాటం సాగిస్తూ ఆ ప్రాంతంలోని యితర ప్రజలతో కలసి ప్రజాస్వామ్య పాలనావ్యవస్థలనేర్పాటు చేసుకోదల్చు కుంటున్నారు. కాబట్టి వీరితో ఎలాంటి ప్రమాదం లేదు. అసలైన ప్రమాదమల్లా గత వందేళ్ళనుండి మధ్యఆసియాలోని అణగారిన ప్రజలమధ్య శత్రుత్వాలను రెచ్చగొట్టి, ఆ శత్రుత్వాన్ని కుర్దులపై ప్రయోగించి తన ప్రయోజనాలను కాపాడుకోదల్చు కుంటున్న సామ్రాజ్యవాదులు, దాని సహ కుట్రదారులతోనే నన్నది వాస్తవం.

**కుర్దులతో యుద్ధం సహజీవనాన్ని నాశనం చేస్తుంది**

ఈరోజు సిరియన్ కుర్దుల ప్రజాస్వామిక వ్యవస్థ టర్కీతో సంప్రదింపులకు సిద్ధపడడంవల్ల ఎర్డోగాన్ ప్రభుత్వం ద్వారా టర్కీ ప్రజలకు ప్రమాదంగా పరిణమిస్తుంది. ఎందువల్లనంటే ఈ పరిస్థితి కుర్దుల సమస్యకు సామ్రాజ్యవాదుల అణచివేత, హింసాయుత రాజకీయాలపై ఆధార పడడం తప్ప వేరే పరిష్కారానికే అవకాశముండదు. ఏమైనా ఈ పంథా రాజకీయం ఈ ప్రాంతంలో జరిగే యుద్ధమనే ఊబిలోకి టర్కీని ఈడ్చుకొస్తుంది. అలాగే మా సరిహద్దులమధ్య తుర్కులు, కుర్దులమధ్య సహజీవనంచేసే పరిస్థితులను విధ్వంసం చేస్తుంది.

**ప్రభుత్వం తన స్వప్రయోజనాలకొరకే యుద్ధంవైపు అడుగువేస్తుంది**

సిరియన్ కుర్దులు, మరియు ఈ ప్రాంత ఇతర ప్రజలకు శాంతినొసగే ప్రజాస్వామ్య పరిష్కారాన్ని దేశంలోపలే సాధించగలిగే అవకాశముంది. కాని ప్రభుత్వం మాత్రం టర్కీని సామ్రాజ్యవాదుల ఎత్తు గడల్లో భాగస్వామిని చేయాలని కోరుకుంటోంది.

ఎర్డోగన్ ప్రభుత్వం, జాతీయ ఎంహెచ్‌పితో ఒప్పందం కుదుర్చుకొని తమ దేశ మనుగడకన్నా తమ మనుగడకు ఆఫ్రిన్ ఆపరేషన్‌ను అవసరమైన చర్యగాచూస్తుంది. ఇది జాతీయ భద్రతకు అవసరమైన చర్యగా చూపిస్తూ పాలకులు ప్రతి ఒక్కరినీ తమ వెనుక వుండాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నారు. అలాగే కుర్దులనేగాక శాంతియుతమైన మానవీయ జీవితాలను కోరుకునే వారిని అణచివేతకు గురిచేస్తున్నారు. ఈ లక్ష్యసాధనకు వారు అత్యవసరపరిస్థితిని, రాజ్యాంగబద్ధ డిక్రీలద్వారా 'తీవ్రవాదంపై పోరు' పేర ప్రభుత్వ సమర్ధకులకు చట్టపరమైన రక్షణ కల్పిస్తున్నారనేది స్పష్టమవుతోంది.

ఈ ప్రాంతంలో శాంతి కొరకు, దేశంలో ప్రజాస్వామ్యం కొరకు మనం మన పోరాటాన్ని ఉధృతం చెయ్యాలి. పాలకులు తమ స్వప్రయోజనాల కోసం దేశాన్ని అగ్నిగుండంలోకి నెడ్తున్న 'ఆఫ్రిన్ ఆపరేషన్'కు స్వస్తిపలకాలని డిమాండ్ చేయ వలసిందిగా లేబర్‌పార్టీగా మేము టర్కీ ప్రజలకు, అన్నిదేశాల కార్మికులకు విజ్ఞప్తిచేస్తున్నాము. ఆఫ్రిన్‌లో ప్రజల సౌభ్రాతృత్వంపై జరుగుతున్న బాంబుదాడికి వ్యతిరేకంగా, ఈ దేశాన్ని యుద్ధ ఊబిలోనికి లాగడానికి వ్యతిరేకంగా, ఈ దేశంలో ప్రజాస్వామ్యం, ఈ ప్రాంతంలో శాంతి కొరకు శ్రామిక, శాంతికాముక, ప్రజాస్వామిక శక్తులన్నీ తమ వంతుగా పోరాటాలు ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

oooo